స్కెచ్

# వయసు ఎలా తగ్గాలి?

"ఏ వయసులో ఆ ముచ్చట అప్పుడే జుట్టు ముడి వేసుకోవటమేమిటి' మా అమ్మాయి వాళ్ళ తాతగారి పోలిక 'అందుకే అంత వళ్ళొచ్చింది. అంతేగాని లేపోతే ఇరవై రెండో యేడు మొన్ననేగా నిండింది అంటూ కళ్యాణిని ఒక్క దులుపు దులిపింది సుందరమ్మ.

కళ్యాణికి మనసు చివుక్కుమన్నది' గరల్సు హైస్కూల్లో టీచర్గుగా పనిచేసే తనకి తప్పని సరిగా జుట్టుముడి అవసరం. 'మీనాక్షిని హెడ్ మిస్ట్రెస్ ఎన్నిసార్లో హెచ్చరించటంవిన్న కళ్యాణి ఉండబట్టలేక స్కూలుకి వెళ్ళే ముందు జడల్లు కుంటున్న మీనాక్షికి హితవు చెప్పింది. అందుకే మీనాక్షితల్లి కళ్యాణిని విదిలించింది మొదలకుండా వూరుకున్నది కళ్యాణి."

స్కూలుకి వెళ్ళేటప్పుడు దార్లో నలుగురు స్టూడెంట్లువీళ్ళని కలుస్తారు వాళ్ళతో బాగామాటాడు తుందిమీనాక్షి ప్రక్కనున్న కళ్యాణిని మరచిపో . ఆకలిగాచూసే మగ్రాళ్ళవయావు కోరంగాచూస్తూ (అదికోపమా!) తమ స్టూడెంట్లకి కాసేమ్మాత్రం తెలిపోకుండా స్కూలుకి చేరుకోవటం ఆమె అలవాటు.

'ఆడవాళ్ళ వయస్సు, మొగవాళ్ళ జీతం అడ గకూడదన్న సామెత గుర్తొచ్చిందికళ్యాణికి. కళ్యాణి కన్నా ఎనిమిదేళ్ళు పెద్దదైన రమణక్కయ్య సంగతి సరేసరి. పట్టి. 'రమణ అనే పిలుపు పెద్దతనాన్ని సూచిస్తున్నది కనుక ఎంచక్కా కుమారీ అని పిలిపించుకో బుద్ధవుతోందావిడకి. 'కుమారి' అన్న పిలుపులో ఆవిడకి వయసు తగ్గకపోయినా అదొక సంతృప్తి 'పాపం' రమణ గారు కొత్త రమణకుమారిగా మారిపోయారు. క్రమంగా ముద్దు పిలుపులోకి దిగి పేరుకి క్షౌరం కూడ జరిగిపోయింది. చక్కా కుమారిగారూ" అని పిలవటం ప్రారంభించారు. ఆమె అభిప్రాయ మెరిగున్న ఇరుగు పొరుగులు .

కళ్యాణి సన్నగా పొడవుగా వయసు చెప్పటా నికి వీలులేని విధంగా వుంటుంది చూపరులకి. ఎప్పుడూ ఒకటే వేషం.. 'ఏమిటే నీ కన్నా మీ అక్కయ్య నయం, చక్కా దోసగింజలా బొట్టూ చెవుల ప్రక్కన జుట్టుకత్తిరించి తిప్పిరింగులూ' అదీ అచ్చం సినిమా స్టారులా ముస్తాబవుతుంది ఇంతచదువూ చదివి అమ్మమ్మలా ముస్తాబూ. నేత చీరలూ, నీ వేషం - నిజం చెప్పా లంటె కుమారికన్నా నువ్వే పెద్దదానివనుకో బుద్ధవుతోందంటే నమ్ము...అంటుంటాయి కళ్యాణి నేస్తురాళ్ళు ... పాపం వాళ్ళకి తెలీదు కళ్యాణి భావం. ప్రతిరోజూ నడిబజార్లో నడిచే ఆడది ఎంత జాగ్రత్తగా వెళ్ళినా ముళ్ళలాంటి మాటలూ ఈటె ల్లాంటి విమర్శలు - బాణాల్లాంటి భావాలు ప్రద ర్శించే విపరీత సంస్కారవంతుల పరీక్షలకి నిల బడే శక్తి లేదని ..

ఆ రోజిప్పుడు మీనాక్షి ప్రక్కనే నడుస్తున్న కళ్యాణి కాళ్ళు ఆగిపోయాయి కళ్ళు రెప్ప




లార్పటంలేదు. ఎదురుగా ఒళ్ళు చెదిరిపోయేలా నడచివస్తున్న రమణక్కయ్య పలకరింపుగా నవ్వుతూ వస్తూంది. పల్చటి కండలు, జారిపోయిన జబ్బలు ముడతలుపడి వెగటుకలిగించే పొట్టా, నడుమూ వీటిని 'దాచటం" అనవసరమన్నట్లు 'స్లీవ్‌లెస్ బ్లౌస్ కుట్టిన వాళ్ళ ప్రతిభను చాటు తూంది బజార్లో బట్టల విలువ తగ్గిపోయింది దెందుకో అర్థమయి నట్టనిపించింది కళ్యాణికి. పూర్వం అంత పెద్ద జాకెట్లకి ఎట్టె గుడ్డ ఖరీదు నాలుగురూపాయలైతే ఇప్పుడు తయా రవుతున్న 'మిని' పాటర్న్‌కి ఎట్టె బటసూడ (అర్ధగజం) ఆ నాలుగురూపాయలకే వస్తున్న ది .. అంటే బట్ట విలువ మరింత పెరిగింది. పొట్టి పిలుప మరింత పెరిగింది"

ఇదేమిటక్కా అది" అనగలిగింది కళ్యాణి "ఎలాగో."

"ఓ' యిదా ఇదే... వెధవ పొడుగు చేతుల జాకెట్లతో సిగ్గెత్తి పోయాననుకో నమ్ము...అయినా ఇలాంటి చిన్నకొడవాళ్ళ (హతోస్మి) కాలాన్ని మైకదలాలి ...మావారి ఫ్రెండు భార్య కుట్టి ందంటే నేను కూడా ఓ రెండు కుట్టించాను. . 'అయినా ఇది తొడుక్కుంటే అందరికీ దాగోవేవ్. ఇందాక ఆటో కొట్లో గాజుగ్లాసులు కొనుక్కుని నువ్వు కనిపిస్తే హడావిడిగా బయటకొస్తుంటే .. కుమారిగారు గర్వంగాచెప్తూ మధ్యలో ఆపేశారు. కళ్యాణికి దడపట్టుకున్నది సంభాషణలో సారం లేకపోగా అమూల్యమైన కాలం అనవసరంగా

## మామిడికాయ మిడుసు

మామిడికాయలువచ్చే రోజులలో చౌకగా దొరికినప్పుడు కొని చెక్కుతీసి చిన్న ముక్కలుగా తరిగి ముక్కలకు సరిపోను వుప్పు పసుపువేసి కలిపి పెట్టుకోవాలి. ఇది సంవత్సరం పొడుగునా ఎప్పుడు కావాలంటే అప్పుడు చేసుకొనేందుకు ఉపయోగిస్తుంది. మిడుసు చేసు కునేటప్పుడు వుప్పుకోవేసిన మామిడి ముక్కలను మనకు సరిపడునంత ఒక స్టీల్ గిన్నెలోకి తీసికొని దానికి సరిపడునంత పెరుగునువేసి కలపాలి. సెనగపప్పు, మినప్పప్పు, ఎండు మిరపకాయలు దోరగా వేయించి కొంచెము ఎండు కొబ్బరికూడావేసి మెత్తగా పొడికొట్టి పెరుగులో కలపాలి. యిష్టమున్నవాళ్ళు వుల్లిపాయలు చిన్న ముక్కలుగకోసి దోరగా వేయించి కలుపుకోవచ్చు. కొద్దిగా పచ్చిమిర్చి ముక్కలు కొంచెము కరివేపాకు కలపాలి యిది అన్నంలోకి ఆధరవుగానే కాకుండా, పూరీ, చపాతీ. దోసెలలో నంజుకునేందుకు బాగుం టుంది.

## దిబ్బరొట్టె

దిబ్బరొట్టె మధ్యాన్నం చేయుకొనేందుకు అయితే ఉదయమే మినప్పప్పు నానపోసి 4 గంటలు నానవివ్వాలి. తరువాత శుభ్రంగా పొట్టుపోవునట్లు కడిగి మెత్తగా రుబ్బుకోవాలి. సన్నని బియ్యపురవ్వను శుభ్రముగా కడిగి పావుశేరుకు గిద్దెడు రవ్వ కలిపి రెండు గంటలు తక్కువలేకుండా నానపెట్టాలి. నానక పోయినట్లయితే రవ్వ కసకస లాడుతుంది. కుంపటిలో బాగా నిప్పుచేసి మందముగా వున్న గిన్నెలోపలికొంచెము నూనెవేసి కాగినతరువాత పిండిలో ఉప్పు జీలకర్ర కలిపి గిన్నెలో మూడువాళ్ళవరకు పిండివేసి పైన గుండ్రంగా మందు పళ్ళెమును పెట్టి, ఎర్రటి నిప్పుల పళ్ళెముపై పోసి గిన్నె అడుగున సన్నని సెగ వుంచాలి. బాగా ఎర్రగా కాలిన తరువాత పైకి నిప్పులు తీసి అట్లకాడతో రొట్టెను గుచ్చితే పిండి అంటుకొనదు. అప్పుడు దింపి అట్లకాడతో రొట్టెను తీయువచ్చును అడుగున రొట్టె ఎర్రగా కాలి, మధ్యలో మెత్తగా వుడికి చాలా రుచిగా వుంటుంది.

## దొండకాయ ఆవకాయ

1 వీశ దొండకాయలు, 1 గిద్ద ఆవాలు గిద్దవుప్పు. గిద్దకారం, సరిపోవునూనె. దొండ కాయలు శుభ్రంగా కడిగి తడిలేకుండా తుడిచి పెట్టుకోవాలి ఆ తరువాత మరీవండుపి, పిందెలు లేకుండా చిన్న చీలికలుగా తరుక్కోవాలి. ఆవపిండి, కారం, వుప్పు (దంచినది) కలిపి ముక్కలుపోసి నూనెపోసి కలపాలి. కొంచెం మెంతులు, ఇష్టమున్న వారు యింగువపొడి వేసి కలపాలి. కలిపిన తరువాత తడిలేకుండా పొడిగావున్న జాడీలోగాని, రాచిప్పలోగాని పెట్టి వుంచి రెండురోజులు వూరిన తరువాత వేసు కుంటే చాలా బాగుంటుంది. 2 నెలలువున్నా చెడిపోదు. తడి తగలకుండా చూడాలి. దొండ కాయ ఆవకాయ సులభంగా అవుతుంది. రుచిగాను వుంటుంది.

జి. రాజ్యలక్ష్మి

## తెలిసిన విషయం తెలియని వివరం

# పంచాంగం (కేలండర్)

చరిత్ర ఏవిధంగానైతే అభివృద్ధి చెందుతూ వస్తూవుందో, పంచాంగంయొక్క అభివృద్ధికూడ అనాదికాలంనుండి అరంభమైంది ప్రపంచంలో ప్రజలు ఒక సమూహంగా యేర్పడి జీవించటం ప్రారంభించటంతోబాటే పంచాంగాలకు అవశ్యకత యేర్పడింది.

తిథి వారం, నక్షత్రం లగ్నం, యోగం, ఈ ఐదునుగురించి తెలియజేసేది కనుక పంచాంగం అని పేరువచ్చింది. పంచాంగం అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించవచ్చును.

అనాదికాలంనుండి క్రీ పూ 1350 స వరకు వుండిన వేదకాలం. క్రీ పూ 1350 మొదలు కీ శ 400 వరకు వుండిన వేదాంత జ్యోతిషకాలం. క్రీ శ 400 మొదలు నేటివరకూవున్న సిద్ధాంత జ్యోతిషకాలం.

వేదాంత జ్యోతిషమే భారతదేశంమొక్క ఆకాశ శాస్త్రంలో చాలా పురాతన గ్రంథం. పంచాంగాన్ని గుణించడానికి కావలసిన గణిత విధులను గురించి చెప్పే సూత్రాలతో సమకూర్చబడిన గ్రంథమిది. సిద్ధాంత జ్యోతిషంలోని ఒక హాఖ మైన అర్కసిద్ధాంత పద్ధతియే ఇప్పుడు భారత దేశంలో అమలు జరుగుతూ వుంది

పురాతన రోం సామ్రాజ్యంలో జూలియస్ సీజర్ పంచాంగ సంస్కరణలు చేయటానికి పూర్వం సంవత్సర ప్రారంభాన్ని గురించి కొమ్ముబాయిద్యాన్ని ఊదటంద్వారా తెలియచేసే వారు.

క్రీ శ 1200 స తరువాత భారతదేశంలో ముస్లిం పరిపాలన ఏర్పడిన తరువాత హిజిరి 'పంచాంగం అమలులోనికి వచ్చింది క్రీ. శ. 1584 లో అక్బర్ చక్రవర్తి 'తారిక్ ఇలాహీ అనే నూతన పంచాంగం అమలులోనికి తీసుకు రాబడింది. భారతదేశం లోనికి 1887లోనే గ్రిగరీ పంచాంగం అమలు లోనికి వచ్చింది.

మన దేశంలో పంచాంగంలో సంస్కరణలు చేయాలనేభావం యీనాడు కలినదిగాదు. లోకమాన్య బాలగంగాధరతిలక్ యీ విషయమై తీవ్రమైనఉద్యమాన్ని సాగించాడు. 1952 సం లో భారత ప్రభుత్వం సంస్కరణలు చేయటానికిగాను ఒక కమిటీని నియమించింది పరిశీలన కాలంలో మన దేశంలో 30 పంచాంగాలు అమలులోనున్నట్లు ఒయట పడింది. ఈ కమిటీ సిఫారసుల ప్రకారం దేశీయ పంచాంగాన్ని ప్రభుత్వం అమలులోనికి తీసుకు వచ్చింది. శక శతాబ్దం ప్రకారం గుణించబడిన యీ పంచాంగాలను ప్రభుత్వ కార్యాలకు వర్తింపచేయాలని; అయితే గ్రిగరీ పంచాంగమునే యింకా అనుసరించాలని ప్రభుత్వం ఒక నిర్ణయం చేసింది.

క్రైస్తవ శతాబ్దం ప్రారంభానికి 78 సం రాల తరువాత శక శతాబ్దం ప్రారంభమైంది దేశీయ పంచాంగంలో వి లోపాలు: చైత్రా, వైశాఖ, జేష్టా, ఆషాఢ శ్రావణ, భాద్రపద ఆశ్వీజం, కార్తీకం, అగ్రహాయణం పేషా మహా పాల్గుణం.

## సాక్షి

వ్యర్థమవుతుమూలాన...రమణక్కయ్య వేసుకొన్న కోటా లో ఎల వయసు దాగనని మారాం చేస్తోంది అయినా దాని గొంతు నొక్కి ఆమె గొప్పగా నటిస్తోంది. చిన్న మనసుతో.

వట్టి రమణక్కయ్యే కాదు - అలాంటి చిన్న మనసువాళ్ళు ఆడవాళ్ళలో చాలామందున్నారు... ఒకప్రక్కన కూతుళ్ళు లంగాలమీదా ఓణీలు వేసుకొంటుంటే తల్లులకి ఐదేసి సంవత్సరాల వయసు తగ్గిపోవటం జరుగుతూ వుంటుంది.. పిల్లకి పదహారేళ్ళు వస్తే తల్లికి ఎప్పటికీ ఇరవై ఎనిమిదవ సంవత్సరం. చచ్చినా అంతె తప్పనంటుంది. కళ్యాణికి నవ్వొచ్చింది..

ఇంతకీ ఒజారుకి దేనికొచ్చావక్కా!...అన్నది కళ్యాణి. ఏదో ఒకటి పలుకరించాలి గనుక.

'నా పుట్టినరోజుకదూ ఎల్లుండి... అన్నది సంబరంగా రమణక్కయ్య".

గబుక్కున యెన్నో పుట్టిన రోజేమిటి?... అని అడగా లనిపించింది కళ్యాణికి. కాని...ఆమె నోటి వెంట అసత్యం పలికించట మిష్టంలేక. మీనాక్షి వెళ్ళిన వయిపు గాభరాగా చూసి వెళ్తొన్నట్లు తలూపి చప్పున అడుగులు వేసింది

స్కూలు అవరణలో ఎదురైన మిగిలిన స్టాఫ్‌ని పరిశీలనగా చూసింది కళ్యాణి. చాలామంది ఎక్కువ వయసు వాళ్ళే అతిగా ముస్తాబు చేసుకోవటం కనిపించింది. పాతికలోపు వాళ్ళు అతి నిర్లక్ష్యంగా, నిరాడంబరంగా కనిపించటమూ వింతగానే కనబడింది.

మొన్నటిదు వరకూ తమలాగే అతి నిరాడంబరంగా వచ్చే సులోచనలోని మార్పు గమనించింది. కళ్యాణి.. అప్పటి సులోచన కాదిప్పుడు. నాల్గు సంవత్సరాలు తక్కువ కనిపించటానికామె తీసుకున్న శ్రద్ధ మెచ్చుకోబుద్ధవుతోంది.. 'పెరుగుతున్న వయసే ఆడదాన్ని హెచ్చరిస్తుందేమో" అనుకుంది కళ్యాణి.

నేనూ ఆడదాన్నేగా ఒక్కొక్క అంకె పెరుగుతుంటే నాకూ ఆ భయం కలుగుతుంది.. అనుకుంటూ ఎండలో తిరుగుతున్నందున తన శరీరంలో కలిగిన రంగు మార్పును చూసుకుంటూ భయపడింది కళ్యాణి. తన భయానికి నవ్వొచ్చింది.

అందుకే కాబోల్ను ఆడవాళ్ళ వయసు చెప్పరు అనుకుంది తనలో తను.

పావం" మొగాళ్ళకి తమ జీతం ఖచ్చితంగా చెప్పటానికకూడా యిదే అవస్థ. చీరకటుకు తిరిగే ఆడదాని ముందసలే చెప్పలేరు. ఆడాళ్ళా తమతో పాటు "ఇన్నంకెటి లెక్కగా సంపాదిస్తున్నారుకదా" ఎలా చెప్పగలరు?..

—కృష్ణప్రియ.

